ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 4 | మే | 2025 | పేజీలు: 4



మాచారెడ్డి మండలంలో పలువురికి

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణి

4

### ప్రభుత్వానికి కనిపించని

# నాలుగో స్తంభం జర్నలిజం

**ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా పనిచేస్తూ..!**

**కంటికి కనిపించని మూల స్తంభం జర్నలిజం..!**

**ప్రతి సమస్యపై స్పందించే ఆయుధం కలం..!**

**రోజురోజుకు కుంగిపోతున్న జర్నలిజం..!**

**వెలకట్టలేని జర్నలిజానికి విలువ ఎక్కడ..?**




**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 03)** ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దానిని రక్షించడం. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

### ప్రపంచ పత్రికా స్వేచ్ఛా..!

ప్రస్తుత ప్రపంచ పర్యావరణ సంక్షోభం నేపథ్యంలో జర్నలిజం యొక్క ప్రాముఖ్యత మరియు భావ ప్రకటనా స్వేచ్ఛకు అంకితం ప్రపంచ పర్యావరణ సంక్షోభం మరియు దాని పర్యవసానాల యొక్క అన్ని అంశాల గురించి అవగాహన ప్రజాస్వామ్య సమాజాలను నిర్మించడానికి అవసరం. ఈ ప్రయోజనం కోసం జర్నలిస్టు పని అనివార్యం అని చెప్పవచ్చు.

### పరిశోదాత్మక పరిశీలనతో వెలికితీత...!

సరఫరా,సమస్యలు, వాతావరణ వలసలు, వెలికితీత పరిశ్రమలు, అక్రమ మైనింగ్, కాలుష్యం, వేటాడటం, జంతు అక్రమ రవాణా, అటవీ నిర్మూలన లేదా వాతావరణ మార్పు వంటి సమకాలీన సమస్యలపై సమాచారాన్ని వెతకడం, ప్రచారం చేయడంలో పాత్రికేయులు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి మరియు ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడానికి ఈ సమస్యల దృశ్యమానతను ..మిగతా 2లో

# నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల

### ఆర్ ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులకు సమీక్ష

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 3. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.నాజీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం) నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తా.కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తాను.కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్త. 23 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు. చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరం గా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నింది దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్గా ..మిగతా 2లో





## సీఈఐఆర్ ద్వారా పోయిన మొబైల్స్ లభ్యం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 3.** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ అనే వ్యక్తి ఇటీవల ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ ద్వారా ఫోన్ గుర్తించి శనివారం ఫిర్యాదుదారుడు శ్రీనివాస్ ను పిలిపించి అప్పగించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఫోన్ ఎవరికి దొరికిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించి రసీదు పొందాలి తప్ప దొరికింది కదా అని ఫోన్ వాడొద్దని ఎస్ఐ తెలిపారు.

## అప్పులబాధ తాళలేక యువరైతు ఆత్మహత్య

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 3** వ్యవసాయ బావి వద్ద బోర్లు పడకపోవడం, అందుకోసం చేసిన అప్పు తీర్చలేక ఓ యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పంతులు పెంటయ్య(26) 8 నెలల వ్యవధిలో తన రెండెకరాల పొలంలో పది బోర్లు వరకు వేయించాడు. అందుకోసం చేసిన అప్పులు తీర్చలేక మన స్థాపంతో ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## సూసైడ్ నోట్ రాసి యువకుడి ఆత్మహత్య



**నాగిరెడ్డిపేట్. మే3 (ప్రజా జ్యోతి):** మండలంలోని గోలి లింగాల గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు (30)అనే వ్యక్తి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోలిలింగాల గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడని,గత 4 సంవత్సరాల క్రితం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దయానంద్ తో తన చెల్లి భవానికి ఇచ్చి వివాహం జరిపించారని,ఆ సమయంలో ఏడున్నర తులాల బంగారం పెద్దల సమక్షంలో ఒప్పుకున్నారు,పెళ్ళిలో నాలుగున్నర తులాలు,తర్వాత తులం బంగారం ఇచ్చారని,మిగతా రెండు తులాల బంగారం బాకీ ఉండడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా,వివాహ సమయంలో చేసిన అప్పులను తిరిగి చెల్లించేందుకు తల్లితండ్రులు పరమ్మ,దుర్గయ్యలు కామారెడ్డిలో వాచ్మెన్ గా పని చేసేవారని చెల్లికి బంగారం కొనివ్వలేక,అప్పులు తీర్చే మార్గం కనిపించగా,జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

### సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న నర్సింలు..

వివాహ సమయంలో ఒప్పుకున్నా రెండు తులాల బంగారం విషయంలో అత్త,భావ,భర్త ఆడపడుచు తన చెల్లిని వేధిస్తున్నారని సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు.తాను చచ్చాక పోలీసులు తరపున తన చెల్లికి న్యాయం చేయాలనీ ఆ లేఖలో పేర్కొన్నాడు. తండ్రి దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం చెయ్యాలి






**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మే 3:** కామారెడ్డి జిల్లా దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా అధికారి సహిద్ అహ్మద్ మసూర్ ఈనెల 20 తేదీన దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తామని సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. ఏఐకేఎస్ మరియు జిల్లా సివిల్ సప్లై అమాలి కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని అదేవిధంగా కార్మికుల 29 చట్టాలను నాలుగు కోడలుగా తీసుకురావడం జరుగుతుందని కార్మికుల హక్కులను కాలా రాస్తున్నారని ఆయన అన్నారు అదేవిధంగా ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు కార్మికులకు పని పెంచడం జరిగిందని కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26 వేల జీతం ఇవ్వాలని ఆయన అన్నారు అదేవిధంగా మోడీ ప్రభుత్వం 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు మాఫీ చేసిన చరిత్ర నరేంద్ర మోడీ దని కేంద్ర ప్రభుత్వము కాంటాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను కాంట్రాక్టు విధానంతో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని నిత్యవసర ధరలు పప్పులు పెట్రోల్ గ్యాస్ డీజిల్ పెంచిన కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సామాన్యులు బతికి పరిస్థితులు లేరని ఆయన అన్నారు అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర లేక అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోలేవని రైతుల సమస్యలు పరిష్కరించకుండా నకలి విత్తనాలు నకిలీ మందులు అరికట్టాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అసంఘటి రంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మరియు ప్రైవేటీపరంలో ఉన్న ఎల్ఐసి బ్యాంకు రావాలా విద్య రైల్వే ఆర్టీసీ రంగాలను ప్రైవేటు అంబానీ ఆదాని లాంటి పెట్టుబడుదల నుండి విముక్తి చేయాలని 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి రాజేందర్ సార్ గారికి సివిల్ సప్లై హమాలీల మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.పీ. బాల్రాజ్ ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్ దశరథ్. సివిల్ సప్లై హమాలీ నాయకులు జిల్లా నాయకులు ఎం కృష్ణ సాయిలు తెలంగాణ రైతు సంఘ జిల్లా కన్వీనర్ ఎం దేవయ్య ఎం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల

మొదటి పేజీ తరువాయి...



మార్చింది దీని ద్వారా పేద రైతుల 3.5 పి ఎం సి నీటి పరిధి తో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుంది. 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 కోట్లు కూడా మంజూరు చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నము దీని ద్వారా 2.8 టిఎంసి సాగునీరు అందుతుంది. పాత డిజైన్ ప్రకారం రైతులు కూడా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ,(కాళేశ్వరం) పనులు భూ సేకరణ మరియు ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 80% వరకు నష్టపరిహారం అందించడం జరిగింది మెం-ొత్తం కేటాయించిన 23 కోట్ల 15 లక్షల తో 100% నష్టపరిహారం అందించి పదిహేను రోజుల్లోపు పనులు ప్రారంభిస్తాము. దీంతో కామారెడ్డి నియోజకవర్గానికి 80 వేల ఎకరాలు బాన్సువాడకు పదివేల ఎకరాలు ఎల్లారెడ్డి కి 30 వేల ఎకరాలు మెదక్ జిల్లా రామాయంపేటకు 12 ఎకరాలు సాగునీటిని అందిస్తాం. కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తాను. అలాగే గోదావరి జలాలు పూర్తిస్థాయిలో పైప్ లైన్లు మరమ్మతు చేసి కొత్త పైప్లైన్ వేసి 20 సంవత్సరాల వరకు తాగునీటి కొరత రాకుండా చూస్తా. వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడంతో. గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి. విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయి.

### మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ...!

అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి. మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుంది అన్నారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు. ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎం ఎల్ డి. బుర్ర మత్తడి నుండి 1 ఎం.ఎల్.డి. పెద్ద చెరువు నుండి 2.5 నీరు వస్తున్నాయి. రెండవ లైన్ పూర్తి అవుతాయి ఎలాంటి నీటి సమస్యలు ఉండవు అన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన వారిని సన్మానించిన ప్రభుత్వ సలహాదారులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 3:** కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంక్ ప్రసాదించిన వారికి నగదు పారితోషకం అందించి సన్మానం చేశారు. ఎస్పీఆర్ స్కూల్ కు చెందిన రాష్ట్ర టాపర్ నిమ్మ అణిచిత 596,కొండ గాయత్రి ఎస్పీఆర్ స్కూల్ 590,తడుపునూరి శ్రీనిత ఎస్పీఆర్ స్కూల్ 590,బి రమేష్ ఎం జె పి ఎర్ర పహాడ్ తాడవాయి మండల్ టాపర్ 587,మౌర్య ఆనంద్ రెడ్డి ఎం జి పి ఎర్రపాడు 581 తాడ్వాయి మండల్, టీ నిక్షియా టిఎన్ఆర్ ఇజేఎస్. లింగంపేట్ మండల్ 581,జి బావిక జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వరాల్ 581, సదాశివ్ నగర్ మండల్. సభా తపస్సు జిల్లా పరిషత్ హై స్కూల్ మాచారెడ్డి 581వీరిని అభినందించారు ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాకు ఒకటి ఇంటర్గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మొదలు పెట్టమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం చేపట్టాలని గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి అన్నారు ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారని వెల్లడించారు.



# ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 7 నుండి జరగబోయే అందాల పోటీలకు వ్యతిరేకంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో వార్డులలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,ఐద్వా,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాతఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిస్ యు జిల్లా కమిటీ సభ్యుడు మైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరగబోయే అందాల పోటీలను రద్దు చేయాలని, ఇదివరకు ఎప్పుడూ జరగని అందాల పోటీలకు ఇప్పుడు ప్రభుత్వం ప్రోత్సహించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక రకాల అఘాయిత్యాలు మహిళలపై జరుగుతున్నాయన్నారు. రోజు రోజుకి హింస పెరుగుతున్న క్రమంలో ఈ పోటీలు నిర్వహించడం కరెక్ట్ కాదని.ఈ పోటీ వల్ల ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేదని తెలిపారు. పెట్టుబడిదారులకు అమ్మాయిల అర్ధనగ్న ఫోటోలతో. బిజినెస్ చేసుకోవడానికి ఉపయోగపడతాయి తప్ప మరి దేనికి ఉపయోగపడవని అన్నారు. దీన్ని రద్దు చేయాలని. అన్ని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయన్నారు.లేదంటే పెద్ద ఎత్తున



ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని. ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సంధ్య,సునంద,పద్మ,ఐద్వా జి ల్లా కమిటీ సభ్యురాలు మాధవి,కళ తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులు ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ అజయ్ ప్రవర్.. డాక్టర్ శ్వేత

బాల్కొండ ఆర్ సి మే 3 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీమగల్ మండలంలో వేసవికాలంలో చిరు వ్యాపారులు జాగ్రత్తలు పాటించాలని వేడి తీవ్రతను బట్టి వచ్చే జబ్బులు మనిషి ఎనర్జీ లెవెల్ తగ్గిపోవడం జరుగుతున్నవి గనుక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వాటర్ లో కలిపి ఐదు పది నిమిషాలకు ఒకసారి నీళ్లను తాగాలని వాటర్ నిల కొబ్బరి నీళ్లు నిమ్మరసం ఇలాంటివి తీసుకునవ్వాలని వేడిలో పని చేస్తున్న చిరు వ్యాపారులు బైక్ పైన ప్రయాణిస్తున్న వారు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను చిరు వ్యాపారులకు అందజేస్తూ అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచామని భీంగల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజయ్ పవర్ డాక్టర్ శ్వేత వేడి తీవ్రతను బట్టి ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి మార్పులు వచ్చినా వెంటనే హాస్పిటల్ కు రావాలని అన్నారు.



## మేకల మండి కోసం స్థల పరిశీలన

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ నగరం లోని కసబ్ గల్లీ లోని హైమది మార్కెట్ లో గల మేకల మండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. వారికి వేరే స్థలం ఇవ్వాలని కసబ్ గల్లీ వాసులు కోరారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశానుసారం శనివారం నుడా ఛైర్మెన్ కేశ వేణు,ఆర్డీఓ స్రవంతి,మున్సిపల్ ఆఫీసర్స్,స్థానిక ఎమ్మార్వో బాలరాజ్ లతో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కుల పెద్దలతో ఈ స్థలం గురించి చర్చించారు.



## రామాలయ పునర్నిర్మానానికి విరాళం అందజేత

రెంజల్, మే 03(ప్రజాజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో ఇటీవల పునర్నిర్మిస్తున్న రామాలయానికి ఎడపల్లి గ్రామానికి చెందిన మేతరి గంగాధర్ 20వేల ఒక వంద రూపాయల విరాళాన్ని రామాలయానికి ఇచ్చారు. ఈ సందర్భంగా రామాలయ కమిటీ చైర్మన్ నితిన్ మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో ఇటీవల పుర నిర్మిస్తున్న రామాలయానికి ఎడపల్లి గ్రామానికి చెందిన మేతరి గంగాధర్ అనే వ్యక్తి 20వేల ఒక వంద రూపాయల విరాళాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్, కురుమ సాయిలు, అంజయ్య,కంఠం గంగాధర్, బొడ్డోళ్ల సాయిలు,రాములు సురేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## జీవితంపై విరక్తి చెంది చెరువులో పడి వ్యక్తి మృతి

రామారెడ్డి మే 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి గ్రామానికి చెందిన లింగాల బాలకృష్ణ గౌడ్ (36) వృత్తి కూలి పని మృతుడు తను పనిచేస్తున్న కల్లు దుకాణంలో పని చేసి మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి రాక, తిరిగి మధ్యాహ్నం తన యొక్క మోటార్ సైకిల్ పై బయటకు వెళ్ళి, గ్రామ సమీపంలో ఉన్న పటేల్ చెరువు లో పడి మృతి చెందడం జరిగింది.అతను మృతుడి భార్యకు ఫోన్ ద్వారా తన యొక్క భర్త పటేల్ చెరువులో మృతి చెందిన విషయం చెప్పగా వెళ్లి చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. మృతుడు తాగుడుకి బానిసై జీవితంపై విరక్తి చెందడం జరిగిందని మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు ఎఫ్ ఆర్ నమోదు చేసి ఎస్ఐ నవీన్ చంద్ర కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## మర్రి వృక్షానికి నిప్పు... ప్రమాదానికి ముప్పు..!

ఎల్లారెడ్డి మే-3(ప్రజా జ్యోతి) రోడ్డు పక్కన ఉన్న మర్రి వృక్షానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మండల పరిధిలోని కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధానరహదారిపై ఒడ్డె గుడిసె వద్ద ఇటీవల రైతులు వరి కోతలు కోసిన తర్వాత పంట పొలాల్లల చెత్తకు నిప్పు పెట్టారు. ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న మర్రి చెట్టు మొదలు భాగానికి అంటుకోవడంతో కాలిపోయి పడిపోయేస్థితిలో ఉంది. ప్రధాన రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళుతుపోతున్నాయి. సంబందించిన అధికారులు ప్రమాదకరంగా ఉన్న మర్రి వృక్షాన్ని తొలగించాలని పలువురు ప్రయాణికులు స్థానికులు అంటున్నారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకొని ఖిల్లా రామ్ మందిర్ మండల్ వర్ని చౌరస్తా వద్ద మటం పవన్ ,కల్పే చిరంజీవి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్రవంతి రెడ్డి,కోడూరు నాగరాజు,బుస్సాపూర్ శంకర్,నారాయణ,సాయి వర్ధన్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ,ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వై.ఓమయ్య,యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 2025 మే 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సమ్మె నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులపై పని భారం పెంచే విధంగా 12 గంటల పని విధానంతో పాటు,గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చే ఆలోచనలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. మెడికల్ కళాశాలలో బడ్జెట్ ను పెంచి కార్మికులను పెంచాలని,వీటితోపాటు మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 8 జాతీయ పండుగ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచి శానిటేషన్, పేషంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందిని పెంచడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించి నూతన వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.హనుమండ్లు, కవిత పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కనిపించని నాలుగో స్తంభం జర్నలిజం




**మొదటి పేజీ తరువాయి...**

నిర్ధారించడం చాలా కీలకం. ప్రపంచంలోని ట్రిపుల్ ప్లానెటరీ సంక్షోభం–వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం వాయు కాలుష్యం డిస్ తప్పుడు సమాచార ప్రచారాలు జ్ఞానం శాస్త్రీయ పరిశోధన పద్ధతులను సవాలు చేస్తారు.

### సైన్స్ యొక్క ప్రామాణికతపై..!

సైన్స్ పరంగా దాడులు బహువచనం సమాచార బహిరంగ చర్చకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి. వాస్తవానికి, వాతావరణ మార్పుల గురించి తప్పుదారి పట్టించే తప్పుడు సమాచారం, కొన్ని సందర్భాల్లో, వాటిని పరిష్కరించడానికి అంతర్జాతీయ ప్రయత్నాలను బలహీనపరుస్తుంది.

### స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి...!

జర్నలిస్టులు పర్యావరణ సమస్యలు వాటి పర్యవసానాలతో పాటు సాధ్యమయ్యే పరిష్కారాలపై ఖచ్చితంగా, సమయానుకూలంగా సమగ్రంగా నివేదించడం అవసరం ఉంది దీనికి సమగ్ర వ్యూహం అవసరం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నిరోధించడం మరియు రక్షించడం.జర్నలిజం ద్వారా అసత్య ,తప్పుడుసమాచారాన్ని ఎదుర్కోవడంతో పాటు, భావ ప్రకటనా స్వేచ్ఛ, శాస్త్రీయ పరిశోధన స్వేచ్ఛ మరియు సమాచారానికి సంబంధించిన కీలక వనరులకు ప్రాప్యత హక్కులను నిర్ధారించడం. మీడియా, ముఖ్యంగా ప్రాంతీయ, స్థానిక, స్వదేశీ లేదా కమ్యూనిటీ ఆధారిత మీడియా యొక్క బహుళత్వం, వైవిధ్యం సాధ్యతను ప్రచారం చేయడం. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల గవర్నెన్స్ కోసం యుఎన్‌ఈఎస్సిఓ యొక్క మార్గదర్శకాలలో సూచించినట్లుగా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పరిపాలన సాంకేతిక సంస్థల యొక్క పారదర్శకత, వారి జవాబుదారీతనం, తగిన శ్రద్ధ, వినియోగదారు సాధికారత మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ఆధారంగా కంటెంట్ నియంత్రణ క్యూరేషన్‌ను పెంపొందించేలా నిర్ధారిస్తుంది. డిజిటల్ వాతావరణంలో నిమగ్నమవ్వడానికి విమ–ర్శనాత్మకంగా ఆలోచించడానికి నైపుణ్యాలు కలిగిన వినియోగదారులను శక్తివంతం చేయడానికి మీడియా సమాచార అక్షరాస్యత ప్రోగ్రామ్‌లను ప్రచారం చేయడం కోసం.

### జర్నలిజానికి ఉండాల్సిన స్వేచ్ఛ..?

న్యూస్ క్లిక్, బిబిసి వంటివి ప్రభుత్వా గ్రహాన్ని చవిచూస్తున్నాయి.అందుకే కదా అంతర్జాతీయ స్థాయిలో పత్రికా స్వేచ్ఛలో మనం 161 స్థానంలో వున్నాం.అంతే కాకుండా, తరచూ మీడియాపై ఆంక్షలు అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నము. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి అని ఏ పత్రికైనా, పౌరుడు అయినా మాట్లాడితే ముఖ్యంగా ప్రశ్నించే గొంతులను నేటి పాలకులు అణగ దొక్కుతున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. సరికదా దాదాపు ప్రతీ పార్టీ ఒక ఛానల్, పత్రిక నడుపుతూ పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిజాయితీగా పని చేయాలంటే పత్రికలకు, సోషల్ మీడియాకు, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉండాలి. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రతీ ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉండాలి.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 02)** గత వారం రోజుల క్రితం రెడ్డి పెట్ గ్రామంలో. విద్యుత్ షాక్ తో గుడిసె కాలిపోవడం జరిగింది. వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది రెండు కుటుంబాలకు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్సా గౌడ్ ఆధ్వర్యంలో తలారి శివరాజు 3000/- రూపాయలు 50 కిలో బియ్యం తలారి లింగం 3000/- రూపాయలు 50 కిలో బియ్యం ఇవ్వడం జరిగింది.ఇటి కార్యక్రమంలో ఎండి ఇర్షాద్, కుమ్మరి శంకర్,బదిలీ సతీష్, మహేష్,రమేష్, సాయిలు,నారాయణ, తదితరులు ఉన్నారు.

# అరుణతార అరుణోదయ రామారావు

## మే 5 అరుణోదయ రామారావు 6 వ వర్ధంతి

### జె.జె.సి.పి.బాబూరావు రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి మే 03 (ప్రజా జ్యోతి)** తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో చెదిరిపోని చిరస్మరణీయమైన తనదైన ముద్ర వేసిన ప్రజా గాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు అరుణోదయ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆలూరు మండలం ములగవల్లి గ్రామంలోని దళిత కుటుంబంలో 1955 జూలై 1 నాడు జన్మించారు. ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ డిగ్రీని అభ్యసించారు. చిన్ననాటి నుండే సాంస్కృతిక కళలపై ప్రత్యేక ఆసక్తి ఉన్న రామారావు తండ్రితో కలసి పౌరాణిక నాటకాలు ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందేవారు. ఈ క్రమంలోనే అదే ప్రాంతానికి చెందిన కమ్యూనిస్ట్ యోధుడు, సి.పి.ఐ (ఎం–ఎల్) నాయకుడు చంద్ర పుల్లారెడ్డితో రామారావుకి ఏర్పడిన పరిచయం క్రమంగా ఆయన సాంస్కృతికోద్యమ జీవితానికి గొప్ప మలుపు తిప్పింది అని చెప్పవచ్చు.

అరుణోదయ రామారావు అనంతపురంలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పాడిన పాటకి ఏకంగా సుప్రసిద్ధ గాయకుడు ఘంటసాల మంత్రముగ్ధుడు అయ్యారు. 'ఆ పాటని పాడినది ఎవరో' అని ఆయన తెలుసుకుని స్వయంగా రామారావును తన దగ్గరకి పిలిపించుకున్నారు. కె.వి.రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'మర్యాద రామన్న' సినిమాలో 'చెబితే చాలా ఉంది' అనే పాటను ఆయన రామారావు చేత పాడించి రికార్డు చేయించారు. కాని ఆ సినిమాలో రామారావుతో రికార్డు చేయించిన పాటను కాకుండా ప్రత్యేకంగా ఎస్.పి. బాలసుబ్రమణ్యంతో పాడించిన పాటను పొందుపరిచారు. ఏది ఏమైననూ వారు ఈ రకంగా వ్యవహరించడం ఏమాత్రం సహేతుకం కాదు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు.

'మనం పాడాల్సింది సినిమా పాటలు కాదు. పీడిత విముక్త జనం పాటలు పాడాలి' అని సి.పి.ఐ (ఎం–ఎల్) నాయకుడు చంద్ర పుల్లారెడ్డి ఈ సందర్భంలోనే రామారావుని క్రమంగా విప్లవ ఉద్యమం వైపు పురోగమింపజేశారు. కాలక్రమంలో అరుణోదయ రామారావుని వెతుక్కుంటూ ఎన్నో కమర్షియల్ సినిమాలకు అవకాశాలు వచ్చిననూ నమ్మిన కమ్యూనిస్ట్ సిద్ధాంతం కోసం ఆయన ఆ సినిమాలకు పాటలను పాడడాన్ని సున్నితంగా తిరస్కరించారు. 'ఆదర్శాలు – విలువలకు ఆయన అత్యధిక ప్రాధాన్యతని ఇచ్చారు' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అంతిమంగా 'ఆయన ప్రజా పాటల వైపే మొగ్గు చూపారు'. ఒక దశలో ఆయన 'ప్రజా పాటలు నాకు ప్రాణం' అని పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. 'అరుణోదయ రామారావు తాను తీసుకున్న గట్టి నిర్ణయానికి కట్టుబడి ఆ దిశగా ముందుకు సాగి అంతే నిబద్ధతతో ఆచరించిన విధానం ఎందరికో స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా గొప్ప ఆదర్శంగాను నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

అరుణోదయ రామారావు 1973 లో 'పల్లెటూరి కూలి రైతా...నీ పిల్లా జల్లా చల్లగా ఉన్నారా?' అనే పాటను మొదటి సారిగా పాడాడు. 1974 లో విరసం మహాసభల సందర్భంగా కానూరి కానూరి వేంకటేశ్వరరావుతో రామారావుకు పరిచయం ఏర్పడడంతో ఆయనకు 'సాంస్కృతికోద్యమ దారిదీపం' లభించింది అని చెప్పవచ్చు. కానూరి వేంకటేశ్వరరావు శిష్యరికంలో ఆయన సాంస్కృతిక రంగంలో ఒదిగి ఎదిగారు. క్రమంగా అరుణోదయ రామారావు అఖిల భారత సాంస్కృతిక కళాకారుల సంఘం కన్వీనర్‌గాను మరియు కానూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటైన అరుణోదయ సాస్కృతిక సమాఖ్యకు కార్యదర్శిగాను సమ–ర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

ఎమర్జెన్సీ సమయంలో 1977 లో అరుణోదయ రామారావు అజ్ఞాత జీవితాన్ని గడిపారు. ఎమర్జెన్సీ సమయంలో ఎన్‌కౌంటర్ కాబడ్డ రామనరసయ్య స్మారకంగా 'అన్నా అమరుడురా%ొ%మన రామనర్సయ్య', 'అడవి ఏడ్చింది పెద్దన్న ఏడని'వంటి పాటలను ఆయన పాడి ప్రజల్ని చైతన్య పరిచారు. ఆయన రాసిన 'జోహారులు...హెూహారులు' పాటను శ్రీరాములయ్య సినిమాలో ప్రదర్శించారు. అలాగే వీరగాథలు, విప్లవ వీర చరితలు, శ్రీకాకుళ గిరిజన పోరాట పాటలు మరియు గోదావరి లోయ పాటలు మొదలైన ఉద్యమ పాటలను ఆయన ఊరు – వాడలు తిరిగి పాడారు. ఆ రకంగా అరుణోదయ రామారావు తన పాటలతో ప్రజల్ని ఉర్రూతలూగించారు. ఒక దశలో అరుణోదయ రామారావు పాటలకు వస్తున్న ఆదరణ చూసిన ప్రభుత్వం 'కనిపిస్తే కాల్చివేయండి' అంటూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

తెలంగాణ మలిదశ పోరాటంలోనూ ఆయన తనదైన శైలితో ప్రజా పాటలలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున చైతన్యపరిచాడు. ప్రతి పాటకు సొంతంగా ట్యూన్ కట్టి శ్రామిక జనావళి సమస్యల విముక్తి కోసం అరుణోదయ రామారావు చేసిన సాంస్కృతిక సేవ అనన్యసామాన్యం. ఆయన ఆదర్శ కమ్యూనిస్ట్ గాను, ఆదర్శ కళాకారుడు గాను నిబద్ధతతో సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు ఉద్యమించారు. అరుణోదయ రామారావు 2019 మే 5 నాడు మ–రణించిననూ ప్రజా పాట కొనసాగుతున్నంత కాలం ఆయన పీడిత జనావళి గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటారు. అంతిమంగా 'ఆయన తరతరాలుగా, యుగయుగాలుగా సాంస్కృతిక రంగంలో సరికొత్త ప్రజా గాయకుడు గాను అరుణతారలా సజీవంగా వెలుగొందుతూనే ఉంటారు.



# మాచారెడ్డి మండలంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణి



మాచరెడ్డి ప్రజాజ్యోతి మే 3. మాచారెడ్డి మండల కేంద్రం కాకుళగుట్ట తండా గ్రామంలో చెరువుకొమ్ము తండా వాసి విస్లావత్ పుల్య కి,మరియు మాచారెడ్డి గ్రామానికి చెందిన సీతారాం కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్టి ఎస్సి బిసి మైనారిటీ ముఖ్య సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్, మరియు బన్సీ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.